విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 29,డిసెంబర్ 2023

కూలీల పొట్టలు కొడుతున్న సీఎం జగన్

- ▶▶వైసీపీ పాలన మూడు నెలల ముచ్చటే
- ▶▶కూలీల వలసలు ఆపండి ఉపాధి పనులు కల్పించండి
- ▶▶సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను తక్షణమే ప్రారంభించాలని కూలీలకు వ్యవసాయ పనిముట్లు వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ కార్మికులు నగరంలోని డ్వామా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ సహా కేశవ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ముందుగా వ్యవసాయ కార్మికులు పలుగు, పార, గంపలను నెత్తిన పెట్టుకొని డ్వామా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక ఆయా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజల కష్టాలను గుర్తించి వలసలను ఆపాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి రోజువారీ వేతనం 6 వందల రూపాయలు ఇవ్వాలన్నారు.జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అతివృష్టి తో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడి గ్రామాల్లో కూలీలు పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. జిల్లాలోని గుమ్మగట్ట, డీ హీరే హాల్, రాయదుర్గం, విడపన కల్, కళ్యాణదుర్గం, సెట్టూరు, కుందుర్పి, కంబదూరు,బ్రహ్మసముద్రం, గుంతకల్లు తదితర మండలాల్లో సుమారు 65 గ్రామాల నుండి వందల కుటుంబాలు ఉన్న ఊళ్లను వదలి కర్నాటక,తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఏకరువు పెట్టారు. వలసలు వెళ్ళిన కుటుంబాల్లోని పిల్లలు,వృద్ధులకు ప్రభుత్వమే ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు వలసలు వెళ్ళిన కుటుంబాలను తిరిగి వారి సొంత గ్రామాలకు రప్పించి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. సీఎం జగన్ కు కష్టించే కూలీలపై ఇసుమంతైనా జాలి లేకుండా పోయిందని విమర్శించారు. శింగణ మల మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్ నారాయణ స్వామి ఉపాధి హామీ కూలీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని వెంటనే ఆయనను విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో సీఎం జగన్ పై వ్యతిరేకత తారా స్థాయికి చేరిందని ప్రజలు తమ ఓట్లతో ఆయన్ను ఇడుపులపాయకు పంపుతారన్నారు. ఇటీవల కేంద్రం నుండి వచ్చిన కరువు బృందం కేవలం చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిందని అటు రైతులకు ఇటు కూలీలకు ఎలాంటి ఉపయోగం చేకూరలేదని దుయ్యబట్టారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి 2 వందల రోజులు పని దినాలు ఇవ్వాలని 6 వందల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం డ్వామా పీడీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య, సహాయ కార్యదర్శులు మల్లెల శ్రీనివాసులు,తిరుపాలు, కే నాగమణి, ఎం చిన్న రాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, ఎర్ర పోతున్న, నాగ రంగయ్య, నారాయణరెడ్డి, తిరుపతయ్య , సంజమ్మ,మల్ రాయుడు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పై ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజుల నుండి నిర్వేదిక సమ్మె చేస్తుంటే ఈ సమ్మె పట్ల స్పందించి అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వ అందుకు విరుద్ధంగా తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను ఉపయోగించుకొని సోషల్ మీడియాలో అంగన్వాడి వర్కర్ల సమ్మె పట్ల, వేతనాల పెంపు పట్ల అసత్య ప్రచారాలు చేయించడానికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తోందని యూనియన్ నాయకురాలు రాధమ్మ తెలిపారు. 17వ రోజు అంగన్వాడి వర్కర్ల సమ్మె కొనసాగింపులో భాగంగా అంగన్వాడి వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. గురువారం అంగన్వాడి వర్కర్ల డి. హీరేహాల్ మండల కేంద్రము లో నందుగల పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రికి రాసిన లేఖలను తపాల బాక్సులు వేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సోషల్ మీడియాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అంగన్వాడి వర్కర్ల సంస్థల పట్ల వారు చేసిన సమ్మె పట్ల వేతనాల పట్ల అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేవలం అంగన్వాడి వర్కర్ల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కోసం ఈ విధంగా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులు నిజ నిజాలను తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారం చేస్తున్న ఈ మూర్ఖులు నిజ నిజాలు తెలుసుకోవాలని, లేనిపక్షంలో ఈ తప్పుడు ప్రచారాలకు వ్యతిరేకంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.అనురాధ, రూప, లలితమ్మ, మండల నాయకులు ఎం.మల్లికార్జున, అంగన్వాడి వర్కర్స్ మరియు అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

జగన్ సార్ మా గోడు వినండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: సీఎం జగన్ సార్ మా గోడు వినండని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్ట్ కార్డులు రాసి నిరసన తెలిపారు. గురువారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్లోని 17వ రోజు అంగన్వాడి వర్కర్ల సమ్మె భాగంగా తాహసిల్దార్ కార్యాలయావరణంలో ధర్నా చేపట్టారు. మధ్యాహ్నం పోస్ట్ కార్డులు రాసి సీఎం జగన్ కు సమస్యను తెలుపుతూ నిరసన తెలిపి పోస్ట్ కార్డులను పోస్టులో పంపించారు. సీఎం జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను మేము కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శవయాత్రతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-ఉరవకొండ : తమ న్యాయమైన సమస్యలన పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ ప్రభుత్వ శవయాత్రతో అంగన్వాడీలు నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం దగ్ధం చేశారు. వీరి నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. అంగన్వాడీలు సమ్మె చేపట్టి గురువారం 17వ రోజుకి చేరుకుంది. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్వాడీల సిబ్బంది రోజుకు ఒక వినూత్న పద్ధతిలో నిరసనలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా సిఐటియు నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీల యొక్క న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నాయకులు, మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి, జ్ఞానమూర్తి, జి.శ్రీనివాసులు, మద్దతు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఈ.కుళాయిస్వామి ఎన్నిక

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశంలో విజయ వాడలో బుధవారం చేపట్టగా అనంతపురం జిల్లా నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఈ కుళాయిస్వామిని ఎన్నిక అయ్యాడు. ఈ సందర్భంగా కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్య లు పరిష్కరించడానికై కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతుగృహాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలిపారు. డిగ్రీ పీజీ అడ్మిషన్లను ఆన్లైన్ విధానాన్ని తీసుకొని వచ్చి విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తా ఉందన్నారు.జీవో నెంబర్ 77 తీసుకువచ్చి పీజీ చదివే విద్యార్థులకు శాపంగా మారింది అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసి యూనివర్సిటీలో విద్యార్థులు ఎలా చేరాలనే దానిపైన శ్రద్ధ పెట్టి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేయాలన్నారు.పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన పోరాటాలు చేస్తానని తెలిపారు.గతంలో ఏఐఎస్ ఎఫ్లో కళాశాల ప్రెసిడెంట్ నుండి నగర అధ్యక్షుడు,నగర కార్యదర్శి జిల్లా అధ్యక్షులుగా పనిచేసి ప్రస్తుతం జిల్లాప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన్నారు.నా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి సిపిఐ రాష్ట్ర సమితికి సిపిఐ జిల్లాసమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-బొమ్మనహాల్: కర్ణాటకలోని బళ్లారి నుండి అక్రమంగా అక్కడి మద్యాన్ని తీసుకున్నస్తుండగా ఉప్పల హాల్ వద్ద బొమ్మనహాళ్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. బొమ్మనహాళ్ ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గోనెహాళ్ గ్రామానికి చెందిన బోయ సిద్ధప్ప అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక కు చెందిన 205టేట్రా ప్యాకెట్లు మద్యం తోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ అన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివి విజయం సాధించాలి

ఏ.పి.పి.యస్.సి గ్రూప్-2 ప్రిలిమనరీ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : నగరంలోని ఏపీ బీసీ స్టడీ సర్కిల్ నందు గ్రూప్-2 శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బు కొఠారి , కలెక్టరేట్ తహశీల్దారు మారుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను గ్రూప్-2 పరీక్ష పై పలు సూచనలు ఇచ్చారు. ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళిక బద్ధంగా చదివి విజయం సాధించాలన్నారు. సిలబస్ ను ఒకటికి రెండుసార్లు అధ్యయనం చేసి సిలబస్ లో ఏ టాపిక్ లు ఉన్నాయో వాటిని మాత్రమే చదువుతూ అవగాహన చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను అర్థం చేసుకుంటూ వాటిపై శ్రద్ధ పెట్టి మరల చదవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది కో-ఆర్డినేటర్ రవీంద్ర, అకౌంటెంట్ వెంకట సుబ్బయ్య, లైబ్రేరియన్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ జయ ప్రకాష్ నాయుడు. అటెండర్లు గోపాల్ నాయక్, నాగరాజు జిలాన్ లు మరియు అధ్యాపకులు ప్రభాకర్, బసిరెడ్డి, శ్రీ సహదేవుడు పాల్గొన్నారు.

చేనేతలను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: చేనేతలను ఆదుకుంటానని నమ్మబలికిన సీఎం జగన్ ఉన్న పథకాలను రద్దు చేసి వారి పొట్టలు కొట్టాడని సీపీఐ అనుబంధం ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి పామిషెట్టి గోవిందు ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆ సంఘం జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే చేనేతల ఆత్మహత్యలు నివారిస్తామని వారిని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక వారి ఊసే ఎత్తడం లేదని ఏకరువు పెట్టారు. జిల్లాలో రైతాంగం తరువాత చేనేత రంగం ప్రధాన మైందని లక్షల కుటుంబాలు ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. నేస్తం పథకం తూతూ మంత్రంగా అమలు చేసి ఒకసారి మత్రమే 24 వేల రూపాయలు ఇచ్చి గతంలో ఉన్న పథకాలను నిర్దాక్షిణ్యంగా రద్దు చేశాడని మండిపడ్డారు. చేనేతలకు హౌసింగ్ లోన్లు, వర్క్ సెట్లు, హెల్త్ కార్డులు, సిల్క్ సబ్సిడి, మహాత్మ భుకార్ తదితర పథకాలను రద్దు చేయడంతో వారంతా దిక్కు తోచని స్థితిలో పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో వెయ్యి కోట్లు కేటాయిస్తామని చెప్పి కేవలం 2 వందల కోట్లు కేటాయించారని దుయ్యబట్టారు. తెలంగాణలో 650 కోట్ల రూపాయలు కేటాయించారని ఏపిలో కనీసం బాధిత చేనేతలను పరామర్శించిన పాపాన పోలేదని విరుచుకు పడ్డారు. ఇటీవల సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో పవర్ లుమ్స్ ప్రొడక్షన్ విపరీతంగా పెరగడంతో చేనేతల కష్టం వృధాగా మారుతోందని నేతన్న నేసిన చీరకు కనీసం గిట్టు బాటు ధర కూడా లెకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ లూమ్స్ను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దుయ్యట్టారు. పథకాల సాధనే ధ్యేయంగా జనవరి 17 న జిల్లా కేంద్రంలో చేనేత కార్మిక సంఘం జిల్లా మహా సభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పురుషోత్తం నాయుడు,మధు, శ్రీనివాసులు,ఎర్రి స్వామి,రమేష్,రామంజినేయులు,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయాలి

----జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్----

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారు లతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ పథకాల కింద నిర్వహించే కార్యక్రమల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ని రూపొందించుకోవాలని, ఆయా కార్యక్రమాల్లో వారు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్ర మాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎక్కడ పొరపాట్లు జరగకూడదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, బీసీ వెల్ఫేర్ ఈడి సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో రాప్తాడులో టీడీపీ జెండా ఎగురడం ఖాయం

టీడీపీలోకి వస్తున్న వారిని ఎమ్మెల్యే సోదరులు అడ్డుకుంటున్నారు

మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: గత నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి కనిపించలేదని.. ఎవరైనా అభివృద్ధి చెందారంటే అది తోపుదుర్తి కుటుంబం మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో వైసీపీకి చెందిన సుమారు 15 మంది నాయకులు వారి అనుచరులతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ పని చేయాలన్నా స్వేచ్ఛ లేకుండా పోయిందని, ఈ నాలుగున్నరేళ్లలో తమకు ప్రాధాన్యత కూడా ఇవ్వలేదని అందుకే తాము టీడీపీ మీద నమ్మకంతో పార్టీలోకి వచ్చామన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోదరులతో విసిగిపోయి చాలామంది వైసిపి నాయకులు టీడీపీలోకి రావాలని అనుకుంటున్నారని,ఎమ్మెల్యే సోదరులు వారిని బెదిరింపులకు గురిచేస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి అన్నదే లేదన్నారు. మా హయాంలో వచ్చిన రోడ్లు వేస్తుంటే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అడ్డుకోవడమే కాకుండా మరో సంస్థకి కాంట్రాక్ట్ ఇచ్చారన్నారు. వారిని కూడా పనులు చేయనివ్వకుండా కమీషన్ల కోసం బెదిరించారని ఇప్పుడు ఆనెపాన్ని తమపై నెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా మమ్మల్ని నిలదీయాలని ప్రజలకి చెబుతున్నారని మండిపడ్డారు. నాతో పాటు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఏ గ్రామంలోకి వెళ్లినా.. ప్రజలు ఎవరిని నిలదీస్తారో తెలుస్తుందన్నారు.పేరూరు డ్యామ్కు నీరందించేందుకు రిజర్వాయర్లు నిర్మిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారన్నారు. వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని మరో నాలుగు నెలల్లో టిడిపి అధికారంలోకి రావడంతో పాటు ఉమ్మడి జిల్లాలోని 14 సీట్లు కచ్చితంగా టిడిపి గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చిన నాయకులందరూ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వంతో విసిగిపోయి తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్న వారికి పరిటాల కుటుంబం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శింగనమల : జిల్లా వ్యాప్తంగా రైతులు సుఖ సంతోషాలతో ఉంటే దేశం కూడా అదే విధంగా ఉంటుందని, నిరంతరం రైతులు శ్రమించి కష్టపడి చెమటోడ్చి పండించిన పంటలను మనకు అందిస్తున్నారని, రైతుల క్షేమం కోరే ప్రభుత్వాలు ఉండాలని, ఆ విధంగా కాకుండా ప్రభుత్వాలు రైతులను నడ్డి విరిచి రైతులపై పెను భారం మోపుతున్నాయని,రైతుల సమస్యలపై రైతుల పక్షాన నిలబడి నిరంతరం శ్రమిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 13వ జిల్లా మహాసభలను జయ ప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు, గత 50 సంవత్సరాలుగా రైతుల పక్షాన రైతు సమస్యలపై నిరంతరం రైతు సంఘం ఆధ్వర్యంలో పో రు కొనసాగిస్తున్నామన్నారు, జిల్లా వ్యాప్తంగా నేటి కరువుకరువు పరిస్థితుల్లో వర్షాలుకురవక రైతులు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందక రైతులు అప్పుల ఊబిలోకూరుకు పోయారని యారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులను ఆదుకోకుండా విస్మయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు, రైతులకు పెట్టిన పంటలకు అనుగుణంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, రైతుల సమస్యల సాధనకై జిల్లా మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమవుదా మని, కనుక రైతు సోదరులందరూ జిల్లా మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ముందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టు పనులకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి గురు వారం భూమి పూజ చేశారు. రూ.30 లక్షలు పంచాయతీ నిధులు, 10 లక్షలు ఎఫ్ఎఫ్సి నిధులతో ఈ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఉరవకొండ పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, వీటితో పాటు తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మండల పరిషత్ మరియు గ్రామ పంచాయతీకి సంబంధించిన కోట్లాది రూపాయల నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్యాస్ గోడన్ ముందు రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆ సమస్య పరిష్కారం కాబోతుందని ఆయన తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిని అందించే కార్యక్రమం వేగవంతంగా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, మాట్లాడుతూ గ్యాస్ గోడన్ ముందు రోడ్డు, మరియు డ్రైనేజీ కల్వర్టు నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి సహాయ సహకారాలు తో పాటు ఎంపీపీ నరసింహులు మాజీ ఎంపీపీ చంద్రమ్మ వార్డు సభ్యులు అందరూ కూడా అభివృద్ధి పనులకు సహకరించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పిటిసి పార్వతమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు బసవరాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, మహేష్,పచ్చిరవి, ఓబన్న, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు దశలవారి ఆందోళనలు

జనవరి 6 నుండి నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర సమితి జనరల్ బాడీ సమావేశం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను కరోనా వారియర్స్ గా కొనియాడిన ప్రభుత్వాలు వారి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి అధికారంలోకి రాకముందు మడమ తిప్పను మాట తప్పను అని పలికి అధికార పీఠంపై కూర్చున్న తరువాత మాట తప్పేది తప్ప ఇంకోటి లేదన్నారు.ప్రజలు అనారోగ్యాలపాలు కాకుండా నిరంతరం కష్టపడే మున్సిపల్ కార్మికులు అనారోగ్యం పాలైతే చూపించుకోవడానికి కనీసం ఈఎస్ఐ కార్డులు లేవన్నారు.2014 సం, కంటే ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా 10,400 మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు.35 వేల మంది ఉన్న మున్సిపల్ కార్మికులకు మాత్రం ద్రోహం చేశారన్నారు.ఒక కుటుంబం జీవించాలంటే 26 వేలు అవసరం అని ప్రభుత్వ లెక్కలు చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు.మున్సిపల్ ఇంజనీరింగ్,పారశుద్ధ్య కార్మికులు అని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు.స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్స్,వాచ్మెన్లకు 4 వేలు వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేపిస్తున్నారన్నారు.ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఆప్కాస్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు.మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు.లేదంటే రేపటి నుండి 29 న ఆర్డి కార్యాలయం,30 న గాంధీ విగ్రహం ముందు నిరసనలు,జనవరి 3 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జనవరి 6 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,కోశాధికారి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి నాగరాజు,నాయకులు నాగేంద్రబాబు,తిరుమ లయ్య, ప్రసాద్,శివకృష్ణ,కుళ్ళాయప్ప, రామాంజి,అసేన్,దేవమ్మ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల గుట్టురట్టు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఎవరికీ అనుమానం కల్గకుండా బొలేరా వాహనానికి చుట్టూ పట్ట (టార్పాలిన్)కట్టి రన్నింగ్ వాహనం లోపల పేకాట ఆడుతున్న 16 మంది పేకాటరాయుళ్ల గుట్టు అనంత పురం జిల్లా పోలీసులు రట్టు చేశారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కూడేరు ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద బొలేరో వాహనం సహా 16 మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వీరిని అరెస్టు చేసి బొలేరో వాహనం, రూ.1,44,680/-నగదు,16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాట పల్లికి చెందిన రమణ ఇందు లో కీలకమైన వాడు. ఇతను తన సొంత బొలేరా వాహనానికి టార్పాలి న్ చుట్టూ కట్టి మొబైల్ గ్యాంబ్లింగ్ కు ఉపయోగిస్తున్నాడు. బొలేరా రన్నింగ్ లో ఉంటూనే పేకాట ఆడిస్తున్నట్లు కచ్చితమైన సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది బృందంగా వెళ్లి వీరిని పట్టుకున్నారు. రన్నింగ్ వాహనంలో పేకాట ఆడుతున్న వీరిని చాకచక్యంగా అరెస్టు చేసిన కూడేరు ఎస్సై మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

పూర్వ విద్యార్థి బాల వీరా రెడ్డికి డాక్టరేట్

జనవరి 6న జేఎన్టీయూ కాన్వొకేషన్

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 13వ కాన్వొకేషన్ జనవరి 6న చేపట్టనున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థి, గౌరవ డాక్టరేట్ ను ఆచార్య కే.బాలవీరా రెడ్డి, మాజీ ఉపకులపతి విశ్వేశ్వరాయ టెక్నాలజీకల్ యూనివర్సిటీ బెళగావి కి ప్రధానం చేసేందుకు గవర్నర్ ఆమోదముద్ర వేసినట్లు ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధన తెలిపారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా టెలికం రెగ్యులేరిటి అథారిటీ ఆఫ్ ఇండియా మెంబర్ ఆచార్య వి. సత్యనారాయణ రాజు పాల్గొంటారని తెలిపారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ.. ఆచార్య కే. బాలవీరా రెడ్డి అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి (1958-1963) కర్ణాటక రీజనల్ ఇంజినీరింగ్ కళాశాల (ప్రస్తుతం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్కల్ కర్ణాటక) సూరత్ కల్ (కర్ణాటక) వివిధ హోదాలలో పనిచేసే కీర్తిని ఇనుమడింప చేశారని అన్నారు.. డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కర్ణాటక, ఉపకులపతి, విశ్వేశ్వరాయ టెక్నాలజీకల్ యూనివర్సిటీ, బెళగావి, చైర్ పర్సన్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, ఎన్ఐటి, సూరత్ కల్, వివిధ కమిటీలలో చైర్మెన్ గా, మెంబర్ గా, ఎన్నో అవార్డులను సొంతం ఘనత ఆయనకే దక్కుతుందని వీసీ పేర్కొన్నారు. కాన్వొకేషన్ వివిధ కమిటీల వారిగా బాధ్యతలను కేటాయించినట్లు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వీసి తెలిపారు. 13వ కాన్వొకేషన్ కన్నుల పండుగగా విద్యార్థుల విజయ శిఖరాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 29,డిసెంబర్ 2023

క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

విశాలాంధ్ర-పెనుకొండ: యువ క్రీడాకారుల్లోని ప్రతిభ పటవాలను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. గురువారం పెనుకొండ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ టీం లకు సంబంధించిన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. అలాగే టాస్ వేసి వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. అనంతరం ఒక వాలీబాల్ జట్టుకు జిల్లా కలెక్టర్ మరో జట్టుకు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ప్రాతినిధ్యం వహించారు.ఎంతో ఉత్సాహభరితంగా క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ జిల్లా కలెక్టర్ వాలీబాల్ ఆటను కాసేపు ఆడారు.అనంతరం వాలీబాల్ క్రీడను వీక్షించారు. అంతకు ముందు క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో బాగా రాణించాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ యువ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్య తో ప్రతిభకు పట్టం కట్టే విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. 47 రోజులపాటు గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ,జిల్లా , రాష్ట్రస్థాయి క్రీడల్లో పోటీలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 15 ఏళు పైబడిన అన్ని వయస్సు కలిగిన వారందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న వచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ద్వారా గ్రామస్థాయి నుండి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం కోసం,క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పోటీపడేలా తీర్చి దిద్దడం కోసం ఆడదాం ఆంధ్ర ఇది అందరి ఆటగా ప్రవేశ పెట్టి క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్,ఎంపీడీవో శివ శంకరప్ప,మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

మాకోద్దు బాబోయ్ ఉషశ్రీ

- ఎమ్మెల్యే అభ్యర్థిగా మాల గుండ్లను ప్రకటించాలి
- శంకరన్నకు టికెట్ ఇవ్వకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేస్తాం
- పెనుకొండ అభ్యర్థిని మారిస్తే ఓటమి ఖాయం
- దుష్టశక్తుల మాటలు నమ్మి అభ్యర్థిని మారుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- వచ్చే ఎన్నికల్లో ఓటమి బాధ్యతను వారే వహించాలి
- గోరంట్లలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకుల అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-గోరంట్ల: నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతి గడపకు వెళుతూ అందరి గుండెల్లో నిలిచిపోయిన ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇవ్వకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం ఖాయమని గోరంట్ల మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని గోరంట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి విలేకరుల సమావేశం నిర్వహించారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా ఉంటూ ఒకసారి ఓటమిపాలై మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొంది. మంత్రిగా కొనసాగుతూ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన మాలగుండ్ల శంకర నారాయణ కు కొంత మంది దుష్టశక్తుల మాటలు విని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొత్త వ్యక్తులకు వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ప్రకటిస్తే ఎవరికి తెలుసని కనీసం ఎప్పుడైనా నియోజకవర్గంలో తిరిగారా అంటూ ప్రశ్నించారు. వై నాట్ 175 అంటూ కొత్త వ్యక్తిని మార్చడం వల్ల కచ్చితంగా ఓటమి తప్పదని తెలిపారు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే పునరాలోచించుకొని ఎమ్మెల్యే అభ్యర్థిగా మాల గుండ్ల శంకర నారాయణ ను ప్రకటించాలని, లేకపోతే మూకుమ్మడి రాజీనామాలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలకు రాజీనామాలు చేస్తామని ప్రకటించారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీ తో పాటు జిల్లాకు ఆప్షన్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తో పాటు ఇతర పదవులు అలంకరించిన ప్రతి ఒక్కరు రాజీనామాలు చేస్తామని, కొంతమంది మాటల వల్ల మాల గుండ్ల కు టికెట్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. చివరకు ఆత్మహత్యలకు కూడా పూనుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే శంకరన్నకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని, ఎమ్మెల్యే మాల గుండ్ల కావాలి, ఉషశ్రీ చరణ్ వద్దు అంటూ నినాదాలు చేశారు. కుల మతాలకతీతంగా వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ సౌమ్యుడుగా అవినీతి రహిత నాయకుడిగా పేరుపొందిన శంకర నారాయణ కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం తో పాటు ఏ గ్రామానికి వెళ్లిన ప్రతి ఒక్కరిని పేరు పెట్టి ఆప్యాయతగా పిలిచే నాయకుడిని వదిలిపెట్టి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడి అవినీతి మంత్రిగా పేరుపొందిన ఆమెకు ఎలా పెనుగొండకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సమావేశంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జడ్పీకో ఆప్షన్ డాక్టర్ భాష, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, సింగిల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, శివశంకర్ రెడ్డి, సర్పంచులు అశ్వర్థ రెడ్డి, రామాంజనేయులు, ప్రభాకర్ రావు, వినోద్ కుమార్, వెంకట కృష్ణారెడ్డి, శ్రీరాములు, బుల్లెట్ బాబు, పాలసముద్రం చిన్న గంగప్ప, ఆది, వెంకట శివారెడ్డి, వార్డు మెంబర్లు ,ఎంపీటీసీ లు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైనర్ బాలికను లైంగికంగా వేదించిన కేసులో ముద్దాయికి జీవితకాల శిక్ష

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: ఫిబ్రవరి నెల లో చిలమత్తూరు మండలం, నల్లరాళ్లపల్లి గ్రామంలో, నలరాలపల్లి గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు, వయస్సు:36 సంవత్సరాలు, తండ్రి తిమ్మప్ప అను వ్యక్తి లైంగికంగా వేధించి అమ్మాయిను బలాత్కారం చేసినందుకు గాను చిలమత్తూరు పోలీస్ స్టేషన్లో మైనర్ బాలిక యొక్క తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో యాక్టుగా గా చిలమత్తూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు యందు ముద్దాయి అయినటువంటి శ్రీనివాసులును 2023 ఫిబ్రవరి నెలలోనే హిందూపురం డి.ఎస్.పి యశ్వంత్ గారు రిమాండ్‌కు పంపడం జరిగింది. ఇన్ని రోజుల కోర్టు విచారణ అనంతరం ముద్దాయి శ్రీనివాసులు చేసినటువంటి నేరం కోర్టులో రుజువు కావడంతో నేడు గౌరవనీయులైన జడ్జి రాజ్యలక్ష్మి ముద్దాయికి రూ,5000/- జరిమానా విధించడం జరిగింది. అదేవిధంగా భాదిత బాలికకు పరిహారం క్రింద 5,00,000/- (ఐదు లక్షలు) అందజేసేవిధంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఇదివరకే 75000/- మంజూరు చేయడం జరిగింది. కీలక కేసులో నిందితుడికి సరైన శిక్ష పడేలా కోర్టుకు వెళ్లి సాక్షులను ప్రవేశపెట్టడం తదితర ప్రాపర్ గా మానిటరింగ్ చేసి నా ప్రస్తుత హిందూపురం డి.ఎస్.పి, కంజక్షన్, పి పి శ్రీ విద్యావతి, హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్, చిలమత్తూరు ఎస్సై గంగాధర్, కోర్టు హెచ్ సి శ్రీ గురుస్వామిలను. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ అభినందించారు.

కాంగ్రెస్ బలపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర - అగళి : సత్య సాయి జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఈనెల 14న జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను, ఎంపిక చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా గతంలో మండల కన్వీనర్ గా పనిచేస్తు న్న లోకేష్ ను మళ్ళీ కన్వీనర్ గా నియమించారు. అగళి మండలం హెచ్డి హళ్ళి మాజీ సర్పంచ్ ఎస్.రాజ్ కుమార్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడంతో వారికి జరిగిన గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్, చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ రాజకుమార్,ఎం.లోకేష్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు జిల్లా స్థాయిలో ఒకరికి మండల స్థాయిలో ఒకరికి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి,కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యు సి మెంబర్ రఘువీరా రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా మండల నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.అలాగేసి డబ్ల్యుసి మెంబర్ రఘువీరా రెడ్డి ఆశీస్సులతోనే మాకు ఈ పదవులు అందాయని నమ్మకాన్ని వమ్ము చేయక పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వీరికి పార్టీలో బాధ్యతలు అప్పగించడం పట్ల అగళి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరు పార్టీలు మారినా అంకితభావంతో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ సేవలు చేస్తున్న వారిని అధిష్టానం గుర్తించి ఎంపిక చేసిందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు.

అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల సమ్మెకు సంఘీభావం

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని ఎమ్మార్వో కార్యాలయ ముందు బాగాన గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు, అదేవిధంగా పురపాలక సంఘ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ తన మద్దతును ప్రకటించారు.తొలుత మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తున్న వారి మధ్యలో మాజీ ఎమ్మెల్యే కూర్చొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయపూరితమైనదని, ప్రస్తుత ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తదుపరి వీరి సమ్మెకు పూర్తి మద్దతును తెలియజేస్తూ 50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కొరకు తాను కూడా తన వంతుగా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.తదుపరి వారు అంగన్వాడి కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరానికి చేరుకొని, వారి మధ్యన కూర్చుని పూర్తి సంఘీభావాన్ని తెలిపారు.దీక్షలకు మద్దతు తెలుపుతూ ఒక లక్ష రూపాయల నగదును వారికి అందజేశారు. తదుపరి గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఈ సమ్మెలు రోజులు గడిచిన ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉండడం సరైన పద్ధతి కాదని, ఇది హేయమైన చర్య అని వారు తెలిపారు. ఆనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీల్లో మాట ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలు గడిచిన అమలు చేయలేకపోవడం దారుణమని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా చర్చలకు పిలిపించి వారి న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని పూర్తి దశలో పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికులు, మున్సిపల్ కార్మికులు తోపాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత : ధర్మవరం పట్టణంలో పలు సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పరామర్శించి, వాళ్ళ ఇళ్ల దగ్గరకు వెళ్లి తన ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా నింపారు. 31 వార్డ్ నాగవేణి భర్త మృతి చెందడంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయలు, సిద్ధయ్య గుట్టకు చెందిన రాప్తాటి రాముడు పక్షపాతంతో బాధపడుతుండగా వారికి పదివేల రూపాయలు, కురువ వీధికి చెందిన ఎల్లప్ప మృతి చెందడంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయలు, లోని కోటికి చెందిన నల్లమ్మ అనారోగ్యంతో ఉన్న ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు,బోయ వీధికి చెందిన సాయి ప్రమాదంలో కాలు పూర్తిగా తొలగించడంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయలు, మారుతీ నగర్ కు చెందిన గురు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆకుటుంబానికి పదివేల రూపాయలు, కొత్తపేటకు చెందిన సునీల్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయలు,గుడ్ సెట్ కొట్టాలికు చెందిన నారాయణస్వామి కూతురు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మానవతాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల ఎన్నికల్లో ఏఐటియుసి విజయం

హర్ష వ్యక్తం చేసిన మండల సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సింగరేణి కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఏఐటీయూసీ విజయ దుందుభి మోగించడంతో సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల నాయకులు గురువారం ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గురువారం సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత రెండవసారి సింగరేణి కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపొందడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్మికుల సంఘం ఎన్నికల్లో సింగరేణి కార్మికులు నక్షత్రం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్‌టీయుసి పై 2000 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలిపించి ఏఐటియుసికి పట్టం కట్టారని చల్లా శ్రీనివాసులు పేర్కొన్నా రు. ఇప్పటికే ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొత్త గూడెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా సిపిఐ పార్టీ అభ్యర్థి కూనం నేని సాంబశివ రావు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన సింగరేణి కార్మికుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కూడా సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ విజయకేతనం ఎగరవేయడంతో భవిష్యత్తులో సిపిఐ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన సత్తా చూపించబోతోందని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, ఆ పార్టీ సీనియర్ నాయకులు గుంజేపల్లి కృష్ణయ్య, లింగప్ప, ఆదినారాయణ ,శంకర, రైతు సంఘం నాయకులు గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, డాబా రామకృష్ణ, ఈశ్వర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉషశ్రీ వద్దు...శంకరన్నే ముద్దు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ శంకర్ నారాయణ కే ఇవ్వాలని గురువారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్,కౌన్సిలర్ సభ్యులు పాల్గొని కళ్యాణ్ దుర్గం ప్రజలు ఉషశ్రీ ని వద్దంటే మా పెనుకొండకు ఎలా పంపిస్తారనీ ఆగ్రహం.. వైసీపీ పార్టీ పెద్దలు మరోసారి ఆలోచించాలని పెనుకొండ నియోజకవర్గం 2014 నుంచి 2024 వరకు 10 సంవత్సరాల పాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ స్థానికంగా ఉంటూ ప్రజలు సాధక బాధకాలు కార్యకర్తల యొక్క సమస్యలు తీర్చుకుంటూ పార్టీని బలోపేతం చేసుకుంటూ శంకరన్న ఎంతో కష్టపడి తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న నియోజకవర్గాన్ని వైసీపీకి కంచుకోటగా మార్చడానికి ఎంతో కృషి చేశారని స్థానిక సర్పంచ్, ఎన్నికలలోనూ ఎంపీటీసీ,జడ్పిటిసి,ఎంపీపీ,నగర పంచాయతీ ఎన్నికలలోను పార్టీ నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేశారని శంకరన్న నియోజకవర్గంలో మంచిపట్టున్న వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడని 2014నుంచి ఇక్కడే కాపురం ఉంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నా డని కావున మరల శంకరన్నకి అవకాశం కల్పించాలని ఉషశ్రీ కి పెనుకొండ టికెట్ కేటాయించవద్దని వైసీపీ పెద్దలను మీడియా ద్వారావిన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు పార్టీ కన్వీనర్లు పాల్గొన్నారు.

రొద్దం మండలం వైసీపీ నాయకులు ఆవేదన....రహదారులు భవనాలు అతిథి గృహం నందు రోద్దంమండలం వైసిపి నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ శంకరన్నకి పెనుకొండ నియోజకవర్గం టికెట్లు కేటాయించాలని ఇతరులకు కేటాయించవద్దని తొందరపడి నిర్ణయం తీసుకోకూడదని శంకరన్న నియోజకవర్గాన్ని వైఎస్ఆర్సిపి కార్యకర్తలను కాపాడుకొంటూ వచ్చి పెనుకొండ కోటలో వైసీపీ జెండా ఎగర వేయడానికి ఎంతో గాను కృషి చేశాడని కావున కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎస్సీ బీసీ మైనార్టీ ఎస్టీలకు సుపరిచితుడుగా ఆత్మబంధువుగా వెలుగొందుతూ మంచి పట్టున్నా నాయకుడిగా పార్టీని పటిష్ట చేస్తూ ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యకర్తలను పార్టీని కాపాడుకుంటున్నాడని అటువంటి వ్యక్తిని మారిస్తే నియోజకవర్గంలో ఇబ్బంది గా మారుతుందని కావున వైసిపి పార్టీ పెద్దలు ఈ విషయంలో పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీపీ, మార్కెట్ యార్డ్ చైర్మన్, సింగల్ విండో అధ్యక్షులు ,సర్పంచ్లు, ఎంపిటిసిలు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు షూరిటీ...భవిష్యత్తుకు గ్యారెంటీ

పరిటాల శ్రీరామ్ కు విశేష స్పందన

విశాలాంధ్ర-ముదిగుబ్బ: చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు బాధితుల్లో కేవలం కొంతమందికి మాత్రమే పరిహారం ఇచ్చి,మిగిలిన వారికి అన్యాయం చేశారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు, ఇళ్లు కోల్పోయిన వారి విషయంలో కూడా రాజకీయాలు చేస్తారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ముదిగుబ్బ మండలంలోని బూదనాంపల్లి, రాఘవంపల్లి, చిన్నకోట్ల, ఎర్రగుంటపల్లి, మొఘలచింతపల్లి గ్రామాలలో పరిటాల శ్రీరామ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆయనకు ఘనస్వాగతం పలికారు. భారీ ఊరేగింపుగా గ్రామాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో కు సంబంధించిన సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలను అందజేస్తూ ఏ ఇంట్లో ఎంతమందికి ఏ పథకం ద్వారా లబ్ధి జరుగుతుందన్నది వివరించే ప్రయత్నం చేశారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపుకు గురైనటువంటి పలు గ్రామాల ప్రజలు ఆయన వద్దకు వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత ఆరేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నామని,అయితే కేవలం కొన్ని గ్రామాల వారికి మాత్రమే పరిహారం ఇచ్చి తమకు ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలో ముంపుకు గురైన గ్రామాల్లో కొందరికి మాత్రమే పరిహారం ఇవ్వడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధితులకు పరిహారం అందించడంలో కూడా వివక్ష చూపుతారా అంటూ ఫైర్ అయ్యారు. ఇందులో ఒక గ్రామానికి కరెంట్ సరఫరా కూడా లేకపోవడంతో,వారే ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధర్మవరం నియోజకవర్గంలో భారీ మెజారిటీతో టిడిపి గెలవబోతోందని శ్రీరామ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నకోట్ల పంచాయతీ, ఎర్రగుంట వల్లి, మొగల చింతపల్లి గ్రామాలకు చెందిన చిన్న పెద్దన్న, నారప్ప, వారాదప్ప తదితర వైకాపా నాయకులు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరి కండవాలు కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమేష్ బాబు తుమ్మల మనోహర,అశ్వర్థ రెడ్డి తుమ్మల నాయుడు,కణం చంద్ర,హరి, బాబి,చికెన్ తిరుపాలు, నారాయణ స్వామి,గడ్డం మోహన తుమ్మల సూరి,గోసల కృష్ణమూర్తి,కొలసాని చంద్ర, తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధిస్తా

---మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ---

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి, అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు వారి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి యొక్క దౌర్జన్యాలు బెదిరింపులు ఇక కొద్ది రోజులు మాత్రమేనని, ఎంతమందిని చంపుతావో దమ్ముంటే రా అని వారు సవాల్ విసిరారు. ఇకనుంచి వైసీపీ కబ్జాలు అరాచకాలు దాడులకు తప్పనిసరిగా అడ్డుకట్ట వేస్తానని, బెదిరేది లేదని, ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం లో రాష్ట్రం నిర్వీర్యమైపోయిందని వారు దుయ్య బట్టారు. వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పై వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి నియోజకవర్గంలో రౌడీయిజం దౌర్జన్యం అధికమైందని, ఆఖరికి పేదల భూములను కూడా బెదిరించి లాక్కోవడం దారుణమని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే ఇక్కటి అరాచకాలపై ప్రత్యేక షిఫ్ట్ వేసి అందరి బాగోతాలు బయటికి తీసి వారు దోచుకున్న సొమ్మంతా తప్పకుండా కక్కిస్తానని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి తమ బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాలనుపై కూడా తాము పోరాడుతామని, 2009లో ఖాళీ సూట్కేస్ తో వచ్చిన కేతిరెడ్డి, నేడు 628 ఎకరాలు కొనుగోలు చేశారంటే అది ఎంత దారుణంగా మారిందని, ఎవరి సొమ్ము అని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా జగనన్న టౌన్షిప్ పక్కన కొంతమంది రైతులని బెదిరించి భూములు లాక్కోవడమే కాకుండా అక్రమ లేఅవుట్లు వేయడం సరి అయిన పద్ధతి కాదని తెలిపారు.ఎకరా 10 లక్షలు ధరకు కొనుగోలు చేసి ఒక సెంటు నాలుగు లక్షలకు అమ్మకాలు నిర్వహించి పేదల సొమ్ము దోచుకోవడం దారుణము అని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి వాటికోసం వివిధ ప్రభుత్వ అధికారులందరూ సహాయ సహకారాలు అందించాలని, త్వరలో చట్టపరంగా అధికారులపై కూడా తాము చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 780 ఎకరాల కు ఇంటి స్థలం కోసం సేకరిస్తే, నేటి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే బినామీ పేర్లతో రాయించుకోవడం సరైన పద్ధతి కాదని తెలిపారు. తెలుగుదేశం హయాంలో నియోజకవర్గానికి 3,387 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తే కేతిరెడ్డి మాత్రం 3,400 కోట్లకు అవినీతికి పాల్పడ్డారని తద్వారా ఎంతోమంది ఆత్మహత్యలకు కారకులయ్యారని వారు మండిపడ్డారు. అన్ని అర్హతలు ఉన్నవారికి ఇంటి పట్టాలు ఇవ్వలేదని, కేవలం వైసీపీ అనుచరులకే ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఈ భూములన్నీ తిరిగి స్వాధీనం చేసుకుంటామని పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తాము ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇసుక దోపిడీ విషయంలో కోట్లు రూపాయలు దోచుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, చిలకం సూర్యనారాయణ రెడ్డి, దుస్సా కృష్ణ, నారాయణస్వామి, దేవేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ రహీం, బోడగల గిరిధర్, బెస్త శివ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద తప్పనిసరిగా నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం వారు పట్టణంలోని మార్కెట్ యార్డులో భద్రపరిచిన ఈవీఎం గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తదుపరి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఈవీఎంసీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల పట్ల కలెక్టర్కు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రెడ్డి, తహసిల్దార్ యుగేశ్వరీ దేవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మయినుద్దీన్,వివిధ రాజకీయ పార్టీనాయకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది

విశాలాంధ్ర-ధర్మవరం: ఓటు వజ్రాయుధం లాంటిదని, ఆ ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ సత్య సాయి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ఓటు పై అవగాహన సదస్సును నిర్వహించారు. తదుపరి ఎంఈఓలు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కు సద్వినియోగం పై తమకు తెలిసిన వాళ్లకు అవగాహన కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కును పొంది ఉండాలని తెలిపారు. ఫారం-6,7,8 లను ఏ విధంగా ఉపయోగించాలి, దానివల్ల కలుగు ప్రయోజనాలను వివరించారు.కళాశాల కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి,ప్రిన్సిపాల్ మల్లికార్జున, వీఆర్వోలు రాము, గంపాలు, ఎన్నికల ఆపరేటర్ రాజేష్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో గురువా రం క్రీడా దినోత్సవ వేడుకలను అత్యంతవైభవంగా పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి శ్రీనివాసులు హాజరై, క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు విద్యలో ఒక భాగమని, విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. ఉత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులకు వివిధ క్రీడలలో గెలుపొందిన వారికి డి.ఎస్.పి శ్రీనివాసులు, డైరెక్టర్ పృథ్వీరాజ్ బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ తో పాటు వ్యాయామ,ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిని చాటుకున్న భంభం హొటల్ అధినేత

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని గోట్లురు గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో నాలుగున్నర లక్షల రూపాయలతో ఓ గదిని నిర్మించి, తన భక్తి భావాన్ని చాటుకున్నారు ధర్మవరంలోని భం భం హొటల్ అధినేత పార్వతి శంకర్. కీర్తిశేషులు పార్వతీ వెంకట స్వామి, భార్య కీర్తిశేషులు పార్వతి వెంకటరమణమ్మ, కుమారుడు పార్వతీశంకర్ కోడలు కీర్తిశేషులు పార్వతి శంకర్, పార్వతి ఆనందమ్మ, కీర్తిశేషులు గుండ్లపల్లి ఈశ్వరయ్య భార్య గుండ్లపల్లి నారాయణమ్మల జ్ఞాపకార్థం ఈ గదిని కట్టించడం జరిగిందని దాతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ దైవాజ్ఞ లేనిదే ప్రపంచములో ఏది కూడా విజయవంతం కాదని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకుంటే, చక్కటి మనశ్శాంతితో కూడిన జీవితం లభిస్తుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు దాతల పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి, ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన" ఆడుదాం ఆంధ్ర"అనే కార్యక్రమంలో క్రీడాకారులు తమ ప్రతిభను ఘనపరచాలని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పట్టణములో వివిధ క్రీడా పోటీలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. క్రీడాకాలం అందరిని కూడా పరిచయం చేసుకొని, శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర దేశానికే ఆదర్శమని,యువతను ప్రోత్సహించేందుకే ఈక్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహించిందని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, ఈ ఆడుదాం ఆంధ్ర అనే క్రీడా అందరి ఆట అని తెలిపారు. మట్టిలో మాణిక్యాలైన క్రీడాకారులను గుర్తించి,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. జిల్లాకు, ధర్మవరం నియోజకవర్గానికి మంచి పేరు, గుర్తింపు తేవాలని వారు తెలిపారు. క్రీడా ఫలితాలను వెల్లడిస్తూ కాకతీయ విద్యా నికేతన్ లో కబాడీ క్రీడల్లో ఏ,బీ ..టీం తలపడగా ఏ టీం విజేతగా 58 పాయింట్లు, కళాజ్యోతిలో బ్యాడ్మింటన్ క్రీడల్లో ఒకటవ,రెండవ జట్లు తరపడగా.. రెండవ జట్టు 30 పాయింట్లు,మూడవ,నాలుగవ జట్లు తలపడగా నాలుగవ జట్టు 30 పాయింట్లు, తదుపరి ఐదవ ఆరవ జట్లు తరపడగా ఆరవ చెట్టు 30 పాయింట్లు విజేతగా నిలిచారు, అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ క్రీడల్లో ఏ అండ్ బి టీములు తలపడగా.. ఏ టీం 95 స్కోర్ లను కైవసం చేసుకొని విజేతలుగా కైవసం చేసుకున్నారు. ఇటువంటి క్రీడలను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి క్రీడాకారులు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్ మేనేజర్ ఆనంద్ కుమార్, వివిధ వార్డ్ కౌన్సిలర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు,శుక్రవారం 29,డిసెంబర్ 2023

ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-కొత్తచెరువు: విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న తెలిపారు. గత తొమ్మిది రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులకు గైరహాజరై సమ్మె చేస్తున్నామన్నారు. గురువారం కొత్త చెరువులో జిల్లాలోనే 1295 మంది ఉద్యోగులు ప్లే కార్డ్స్ చేతపట్టి నాలుగు రోడ్ల కూడలి నుండి డీఈఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఈఓ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షాలు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారన్నారు. తమ్ము ఈ ధర్నాలో పాల్గొంటే విధులకు హాజరు కావాలని తమకు నోటీసులను కూడా ప్రభుత్వం జారీ చేశారన్నారు. అక్కడ ఆ పతులను దగ్ధం చేశారు. ఈ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగులు అందరికీ హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పార్ట్ టైం విధానం రద్దు చేసి ఫుల్ టైం కాంటాక్ట్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ గ్రాజిటీ 10 లక్షలు ఇవ్వాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని పదవి విరమణ వయసు 62 సంవత్సరాల పెంచాలని, కూడిన వలు డిమాండ్లను నెరవేర్చాలన్నారు. మరణించిన ఉద్యోగులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రతినెల 1వ తేదీ వేతనాలు చెల్లించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. వీరికి పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపారు. అనంతరం డీఈవో మీనాక్షికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ మీ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. సమస్య పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్ర, సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘాల నాయకులు ఓబులేసు ,శ్రీనివాసులు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సిబ్బందిని పెంచాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారము పట్టణ ప్రాంతంలో జనాభా పెరుగుదల అనుగుణంగా సిబ్బందిని పెంచాలని సిఐటియు పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో మూడవ రోజు మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. జీవో నెంబర్ 7 రద్దు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ దాదాపు నాలుగున్నర సంవత్సరం అయినప్పటికీ నెరవేర్చక పోవడం మున్సిపల్ కార్మికులపై వివక్ష చూపడమే అన్నారు. కావున ఇప్పటి కైనా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వన్నూరప్ప, లక్ష్మీదేవి, శంకర్, రాముడు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ పంపిణీ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తూమకుంట చెకపోస్ట్ నందు,వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఉషసిలై స్వాలంబన, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడిబిఐ)వారి సౌజన్యంతో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం తొమ్మిది రోజులు పాటు నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో హిందూపురం మండల యంపిడిఓ పి.నరేంద్రకుమార్, పంచాయతీ సెక్రటరీ కెంచ రాయప్ప, ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ టి.రాజ్ కుమార్, వియంయం కోఆర్డినేటర్ శివయ్య పాల్గొన్నారు. యంపిడిఓ. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, వాసవ్య మహిళా మండలి కౌన్సిల్, ఉష సిలై కంపెనీ, యస్ ఐ డి బి ఐ వారి ఆర్థిక సహకారంతో 25 మంది అణగారిన వర్గాలకు చెందిన వితంతువులు, ఒంటరి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన మహిళలు, మహిళా సాధికారికత స్వావలంబన సాధించాలని ఈ ప్రోగ్రాం ముఖ్య ఉదేశ్యన్ని సాధిస్తారని వారిని అభినందించారు. డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్ ఉష కుట్టు మిషన్, సైన్ బోర్డు, బుక్స్,ధ్రువ పత్రాలు అందిస్తూ, మహిళలు మరింత అభివృద్ధి లోకి రావాలని కోరారు. ఈ టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి ఉష, యస్ ఐడిబిఐ వారి ఆర్థిక సహకారంతో వాసవ్య మహిళా మండళి అద్వర్యంలో అందచేశారు. ఈకార్యక్రమంలో కుశల్ ఆరోగ్య సిబ్బంది, ఆల్మదర్ మున్నా, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

బట్టల దుకాణం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో ముక్కర నాగార్జున అనే వ్యాపారి పోలీస్ స్టేషన్ ఎదురుగా 'స్వాధ లినెన్ హౌస్' పేరుతో ఏర్పాటు చేసిన నూతన బట్టల దుకాణాన్ని గురువారం రిబ్బన్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన స్వాధ లినెన్ హౌస్ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన తొలి బోణిగా నూతన వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, జడ్పిటిసి సభ్యులు పార్వతమ్మ, సర్పంచ్ లలిత, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, వైస్సార్సీపీ నాయకులు, బసవరాజు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షులు ఆంజనేయులుకి సన్మానం

విశాలాంధ్ర - కూడేరు : అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం శివరంపేట గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల కాలం నుండి సామాన్య కార్యకర్త నుండి పనిచేస్తూ తను నమ్ముకున్న సిద్ధాంతంలో భాగంగా ఎక్కడ కూడా మచ్చలేని లీడర్గా పనిచే స్తూ అంచలంచలుగా ఎదుగుతూ నేడు కాంగ్రెస్ పార్టీలో డీసీసీ ఉపాధ్యక్షు లుగా ఎన్నిక కావడం మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు జిల్లా ప్రజలకు చాలా సంతోషం ఇచ్చిందని, అటువంటి నాయకుని సన్మానించడం చాలా సంతోషంగ ఉందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు. డిసిసి ఉపాధ్యక్షులు ఆంజనేయులును మండల కేంద్రంలో చాలా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు ఎంఆర్పిస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు, విహెచ్పిఎస్ నాయకులు పోలన్న, జగన్నాథ్, ఇప్పేరు శైలాద్రి యాదవ్, పొట్టిచెరువు వెంకటరాముడు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - పుట్లూరు : మండల వ్యాప్తంగా ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా గురువారం బాలాపురం గ్రామ సచివాలయ పరిధిలోని క్రీడాకారులకు పుట్లూరు మండల కేంద్రంలోని గ్రౌండ్లో క్రికెట్, వాలీబాల్ పోటీలను ఎంపీడీవో యోగానంద రెడ్డి, వివోఆర్డి ఆనంద్ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ వెంకట నాయుడు ట్రాస్ వేసి ఆటలను ప్రారంభించడం జరిగినది. సచివాలయ పరిధిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో యోగానంద రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయసిబ్బంది,వాలంటీర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు జై కిసాన్ ఫౌండేషన్ కు ఆహ్వానం

విశాలాంధ్ర-ఉరవకొండ: మిల్లెట్స్ రివల్యూషన్ (రాయలసీమ-ఒక కేస్ స్టడీ)పై జరిగే జాతీయ సదస్సుకు స్పీకర్గా ఉరవకొండ కి చెందిన జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా గురువారం ఓబులేసు ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని శ్రీ సత్యసాయి జిల్లాలోని భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో ఈనెల డిసెంబర్ 29 నుండి 30వ తేదీ వరకు జరగనున్న ఈ సదస్సులో వ్యవసాయంలో మిల్లెట్స్ పరివర్తన సంభావ్యతపై అంతర్దృష్టితో కూడిన చర్చలు మరియు జ్ఞాన-భాగస్వామ్యానికి వేదిక అవుతుందని తెలిపారు. ఈ సదస్సు యొక్క ప్రాథమిక లక్ష్యం సుస్థిర వ్యవసాయాన్ని సాధించడంలో మరియు ప్రపంచ ఆహార భద్రతకు భరోసా ఇవ్వడంలో మిల్లెట్ల సామర్థ్యాన్ని సమగ్రంగా అన్వేషించడం.జొన్నలు, పెర్ల్ మిల్లెట్, ఫింగర్ మిల్లెట్ మరియు ఫాక్స్టైల్ మిల్లెట్తో సహా మిల్లెట్‌లు శతాబ్దాల నాటి సాగు పద్ధతులను కలిగి ఉన్నాయి. వాటి ప్రత్యేక లక్షణాలు సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో వాటిని కీలకంగా ఉంచుతాయి. అని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులో చర్చలు జరుగుతాయి అని పేర్కొన్నారు.

భూములు పంచిన ఘనత సీపీఐదే...

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దున్నేవాడికే భూమి నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదవాడికి భూములు పంచిన ఘనత సాధించిందని సీపీఐ కంబదూరు మండల కార్యదర్శి తిరుపాల్ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఎగువపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ కామ్రేడ్ కుమ్మర రామన్న పార్టీ జెండా ఆవిష్కరించగా మండల కార్యదర్శి తిరుపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భావం జరిగిందన్నారు. తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాలకు భూములు పంచిన ఘనత సిపిఐదేనన్నారు. సుమారు 45 వేల ఎకరాలు భూములను పేదవారికి పంచి దున్నేవాడికే భూమి నినాదాన్ని అమలుపరచినామన్నారు. కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి కిష్టప్ప, మండల సహాయ కార్యదర్శి మురళీకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఆకులూరప్ప,నారాయణస్వామి,వడ్డే రామన్న, ముత్యాలప్ప, బొజ్జన్న, ఏఐవైఎఫ్ నాయకులు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రుణాలపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం ఎడిసిసి బ్యాంక్ మేనేజర్ దీపిక మహిళా సంఘాల రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ డి సి సి బ్యాంకు లో నూతనంగా రుణాలు తీసుకునేవారికి వడ్డీ శాతం తక్కువ అని, అదేవిధంగా ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా రుణాలు మంజూరు చేయబడునని, తదితర వాటిపై మహిళలకు అవగాహన కల్పించారు.అనంతరం సిసి రామాంజనేయులు మాట్లాడుతూ ఇదివరకు శ్రీనిధి లోను కింద కేవలం 3 లక్షల వరకు గ్రూపులోని ఏడుగురు సభ్యులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుండదని, ప్రస్తుతం గ్రూపులోని 10 మంది సభ్యులకు ఐదు లక్షల వరకు శ్రీనిధి లోను మంజూరు చేయబడనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్వరి, సీసీ లక్ష్మీనారాయణ,వివో ఏ గిరి,పల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

100 మీటర్ల పరుగులో జిల్లా ఎస్పీ ఫస్ట్ ప్లేస్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా పోలీస్ స్పోర్ట్స్ లో భాగంగా స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 100 మీటర్ల పరుగులో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. గురువారం జిల్లా పోలీస్ పురుషుల విభాగం 100 మీటర్ల పరుగును ఎస్పీ ప్రారంభించారు. బేస్ట్ త్రీ మెంబర్స్ ను సెలెక్ట్ చేసి వారితో పాటు జిల్లా ఎస్పీ మరియు ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ లు పరుగెత్తారు. ఈ పరుగులో ఎస్పీ ప్రథమ స్థానంలో నిలిచారు. అనంతరం మహిళా విభాగంలో 4×100 రిలేను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, సి.ఐ లు శంకర్ రెడ్డి, దేవానంద్, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాంధ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండల పరిధిలోని కోడపగాని పల్లి కి చెందిన ఈడిగ జగన్మోహన్(51)ఇటీవలే గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. ధైర్యంగా ఉండాలని భార్యా పిల్లలకు సూచించారు. వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి అందాల్సినవి త్వరగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలమ్మ, మాజీ సర్పంచ్ లోచర్ల రాజారెడ్డి ,సింగల్ విండ్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి ,నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, భయపరెడ్డి, పాల్గొన్నారు.

ఉచిత మంచినీటి సరఫరా

విశాలాంధ్ర-పెనుకొండ : హజ్రత్ బాబా ఫక్రుద్దిన్ పెనుకొండ బాబయ్య స్వామి వారి 751వ ఉరుసుకు విచ్చేసిన భక్తులకు దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో ఉచిత మినిరల్ వాటర్ ఐదో రోజులుగా ఉచిత త్రాగునీరు సరఫరా స్థానిక దర్గా ప్రాంగణం,దర్గా సర్కిల్, ఆర్టీసీ ఏరియా ప్రాంగణం , తాహసిల్దార్ కార్యాలయ ప్రాంగణం,ఈద్గా ప్రాంగణంలో ఏక్కడ భక్తులకు అక్కడ నేరుగా వెళ్ళి త్రాగునీరు ,మినిరల్ వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్న దర్గా పీఠాధిపతి తాజ్ బాబా.

గెలిచిన సొమ్ముతో పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

విశాలాంధ్ర-తనకల్లు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గెలుపొందిన సున్నంపల్లి వారి పల్లి క్రికెట్ టీం సభ్యులు వారికి వచ్చిన రూ.5,116ల బహుమతితో అదే గ్రామానికి చెందిన పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసేందుకు ఆ మొత్తాన్ని వైసిపి నాయకుడు చిన్నపరెడ్డికి అందజేశారు. ఫైనల్ మ్యాచ్లో సున్నంపల్లి వారి పల్లి జట్టుతో ఎర్ర చెరువుపల్లి జట్టు తలపడగా సున్నంపల్లి వారి పల్లి జట్టు విజయం సాధించింది. యువకుల దాతృత్వానికి వైసీపీ నాయకుడు చిన్నపరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, కెప్టెన్ ముని కుమార్ టీం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం జెండావిష్కరణ అలాగే సమావేశం కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఐదు మండలాలకు సంబంధించిన మండల అధ్యక్షులకు జిల్లా కార్యవర్గ సభ్యులకు నియమక పత్రాలను శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, కోటాసత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాలాజీ, మనోహర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వం తీసుకురావడమే ముఖ్య ఉద్దేశంగా ప్రతి ఒక్కరి పని చేయాలని, అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని, అలాగే రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సహకారంతో రాష్ట్రం లో భారీ ఎత్తున తెదేపా వైకాపా నుండి చాలామంది ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఈ విషయాన్ని గుర్తించుకొని ప్రతి ఒక్కరు దాదాపు పది సంవత్సరాలు కష్టపడ్డారు.కాబట్టి మీ అందరికీ సముచిత సానం ఉంటుందని, త్వరలోనే మనందరి ప్రియతమ నేత సిడబ్ల్యూసి రఘువీరా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం ఆధ్వర్యంలో రాష్ట్రానికి భారతదేశ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ భావి ప్రధాని రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, పర్యటిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు నాగరాజు,మంజునాథ్,గౌడప్ప,లోకేష్,గురుమూర్తి, మడకశిర టౌన్ ప్రెసిడెంట్ బాబు ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు అగలి రాజశేఖర్, రోళ్ల సత్యనారాయణ రెడ్డి, అమరాపురం శ్రీనివాస్, మడకశిర లక్ష్మీనరసింహారెడ్డి అలియాస్ బాయపు రెడ్డి, సురంగలనాగరాజు, జిల్లా కిషన్ సెల్లో అధ్యక్షులు రాళ్ళపల్లి వరద రాజు,తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనే వికసిత భారత్ లక్ష్యం

విశాలాంధ్ర-తనకల్లు : పేదల సంక్షేమంతో పాటు ఉపాధి కల్పన, వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి, మహిళా సంక్షేమం తదితర అంశాలను మేలవించుకొని ప్రధాని నరేంద్ర మోడీ వికస భారత్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో ప్రజలతో వికసిత భారత్ పై అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమేకాక 247 నాటికి అభివృద్ధి చెందిన దేశాల్లో భారతదేశం ఒకటిగా చూడాలన్నదే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అన్నారు. దేశంలోని గ్రామీణపేద ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ 17 రకాల పథకాలను అమలు చేస్తుందని, వీటి ద్వారా ఇప్పటికే 13 కోట్ల మందికి పైగా లబ్ది పొందుతున్నట్టు తెలిపారు. అర్హులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చొరలు చూపి ప్రజలకు మేలు చేకూర్చాలన్నారు. వికత్ సంకల్పయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి, నవ భారతాన్ని నిర్మిద్దాం అన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఉద్దేశంతో మొబైల్ వ్యాన్ ద్వారా వీడియో చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు హసనాపురం చంటి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి మేకల నాగార్జున, మండల అధ్యక్షుడు రాజన్న, బిజెపి మండల కన్వీనర్ రెడ్డి అప్ప రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, సురేష్, నరేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో కరువు పై చర్చించాలి

విశాలాంధ్ర-గుడిబండ: ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని తక్షణమే నిర్వహించి కరువు పై చర్చించి కరువు నివారణ చర్యలు చేపట్టాల్సిందిగా ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ అధికార యంత్రాంగాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గుడిబండ మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీనివాసమూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ అధికార యంత్రాంగం పంచాయతీరాజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తోందని,ఏపీ పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 59 ప్రకారం ప్రతి 90 రోజులలోగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించాలని స్పష్టంగా చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తూ 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని,వైకాపా ప్రభుత్వం గ్రామీణ స్థానిక ప్రభుత్వాలను చిన్న చూపు చూస్తోందని, ఒకవైపు గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులను అక్రమంగా దారి మళ్ళిస్తూ మరోవైపు సకాలంలో మండల, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలు జరపక స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తోందని,జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి వందలాది గ్రామాల్లో వేసవి రాకముందే తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, పశుగ్రాసం లేక మూగజీవాలు కబేళాలకు తరలిపోతున్నాయని,విద్యుత్ కోతలతో బోర్ల కింద పంటలు ఎండిపోతున్నాయని, ఉపాధి హామీ పథకం అక్రమాలకు నిలయంగా మారిందని, పొట్టకూటి కోసం వేలాది వ్యవసాయ కార్మిక కుటుంబాలు వలస బాట పట్టిన నేపథ్యంలో తక్షణమే ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేసి కరువు ఉపశమన చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా పరిషత్ చైర్మన్ ను, సీఈఓను టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

అధిష్టానం ఎమ్మెల్యే ,ఎంపీ, సీట్లు ఎవరికి కేటాయించిన వారికే మా మద్దతు...జడ్పిటిసి

విశాలాంధ్ర-గోరంట్ల: పెనుగొండ నియోజక వర్గం గోరంట్ల మండలం గోరంట్ల మండల జడ్పిటిసి వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ అధిష్టానం ఎవరికి ఎమ్మెల్యే సీటు ఇచ్చిన వారికే మా మద్దతునిస్తామని తెలిపారు మా నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెనుగొండ నియోజకవర్గానికి ఎవరైనా సరే వారికి టికెట్ కేటాయిస్తే అధిష్టానం ఆదేశానుసారం అందరం కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని తెలిపారు జగన్మోహన్ రెడ్డి హయాంలోని బడుగు బలహీన వర్గాలకు బీసీ ఎస్టీ మైనారిటీలకు సముచిత స్థానం కల్పించారని వైసిపి నాయకులు కార్యకర్తలు వచ్చే ఎన్నికలలో 175 175 సీట్లు గెలిపించాలని ఆయన కోరారు ప్రతి ఒక వైసీపీ నాయకుడు కార్యకర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని మన నాయకుడు బాటలోని మనం నడవాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికలలో పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి జగనన్నకు బహుమతిగా ఇస్తామని అన్నారు.

కాంగ్రెస్ 139వ ఆవిర్భవ దినోత్సవంలో గుడిబండ నాయకులు

విశాలాంధ్ర-గుడిబండ: జిల్లా కేంద్రం పుట్టపర్తి పట్టణంలో కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల అధ్యక్షుడు గా ఆర్ నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంతరాజు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడిగా వరదరాజులు లకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే ముఖ్య ఉద్దేశంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటీ శ్రీధర్,కోటాసత్యం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాలాజీమనోహర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆసే ప్రదర్శన

విశాలాంధ్ర-పెనుకొండ : బాబయ్య స్వామి751 ఉరుసు మహోత్సవంలో బాగంగా దర్గా అసే కార్యక్రమాము జరిగింది. అసా అంటే శ్రీ బాబయ్య స్వామి చేతికర్ర ఈ అసా సంవత్సరానికి ఒక ఉరుసు సమయంలో అది కూడా ఒక రోజు మాత్రమే బయటకు ప్రదర్శనకు భక్తి శ్రద్దలతో పీఠాధిపతి తాజ్ బాబా ప్రదర్శించారు. అనంతరం దర్గాలోని స్వామి వారి ఐదు పీర్లతో ఏడు ప్రదక్షిణలు నిర్వహించి,భక్తుల సందర్శనార్థం ఉంచారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కలశ పూజా... రుద్రాభిషేకం వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మాధవ నగర్ కెపిటి స్ట్రీట్ చెలిమి వద్ద ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు శ్రీ సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగవ రోజు ఉదయము, సాయంత్రం కలశ పూజ, రుద్రాభిషేకం త్రిశతి నామముల పూజ, ప్రాంతం దీక్ష, సాయం దీక్ష, నవగ్రహ లక్ష్మీనారాయణ మహాలక్ష్మి హెూమాలు, విగ్రహముల స్థాపన గర్భ పూజ, అష్టావధాన సేవ అష్టోత్తర పూజలను ప్రధాన అర్చకులు మోహన్ స్వామి, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని వివిధ పూలతో ప్రత్యేక పూజలను వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు, భక్తాదులు ఆలయ కమిటీ నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు. శిఖర కలశ స్థాపనకు, మూలవిరాట్ విగ్రహాలకు వివిధ పూలలతో అలంకరించి ప్రత్యేక పూజలను, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం జరిగిందని ఆలయ గౌరవాధ్యక్షులు గద్దం పార్థసారథి, పళ్లెం వేణుగోపాల్, సోలిగాళ్ళ వెంకటేశులు, అధ్యక్షులు బండారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సుందరేషన్, కార్యదర్శి పామయ్యగారి లక్ష్మీనాత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరి రోజు 29న కలశపూజ ప్రాణ ప్రతిష్ఠ, పంచామృతాభిషేకం, అలంకరణ,అష్టోత్తర నామ పూజలు తోపాటు వివిధ హెూమాలు, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన తదితర కార్యక్రమంలో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ వేడుకలకు పట్టణంలోని భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొంది విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహకార దర్శి కోటం హేమంత్ కుమార్, కోశాధికారి వెంకట నరసింహులు, సహా కోశాధికారులు నాగభూషణం, రంగనాయకులు, సహకోశాధికారులు నాగభూషణం మామిళ్ళ రంగనాయకులు, సహా అర్చక బృందం భరద్వాజ, ప్రసాద్ శర్మ, రవి స్వామి, రాజశేఖర్, ఫణి కుమార్ శర్మ, గణేష్,లక్ష్మీపతి శర్మ,సుమంత్ కుమార్,ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.